క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఎల్లారెడ్డిలో బీజేపీ నాయకులు నిర్వహించారు. పట్టణంలోని గాంధీచౌక్‌లో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎస్‌ఎన్‌రెడ్డి, బాలకిషన్, విద్యాసాగర్, ప్రశాంత్‌గౌడ్, సతీష్, రాజేష్ తదితరులు ఉన్నారు.

తైబజార్ వేలం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): పద్మాజివాడిలో గురువారం తైబజార్ వేలం నిర్వహించారు. రోజువారి సంతను రూ.52వేల 300లకు హన్మంత్ రెడ్డి, వారాంతపు సంతను ఎండీ యాదుల్ రూ.56వేల 600లకు దక్కించుకున్నారు. ఏప్రిల్ 1, 2023 నుంచి మార్చి 31, 2024 వరకు తైబజార్ గడువు ఉంటుందని మండల పంచాయితీ అధికారి సురేందర్ రెడ్డి తెలిపారు. సర్పంచ్ మడిపెద్ది కవిత ఆనంద్, ఉప సర్పంచ్ రజీయోద్దిన్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్ పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి, లింగంపేట మండలంలోని పలు గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలకు పీసీసీ కార్యదర్శి సుభాష్‌రెడ్డి బుధవారం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందించారు. కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు గతంలో అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారికి అందించినట్లు సుభాష్‌రెడ్డి తెలిపారు. నాయకులు జనార్దన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, అఫీజ్ తదితరులున్నారు.

ఆడపిల్లలకు అండగా కల్యాణలక్ష్మి




పిట్లం(జుక్కల్): మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కల్యాణలక్ష్మి, చెక్కులను లబ్ధిదారులకు జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేత విజయ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. అనంతరం అర్హులైన 10 మంది మహిళలకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వాసరి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

హన్మాన్ ఆలయ అభివృద్ధికి సహకారం

భిక్కనూరు: సిద్ధరామేశ్వరనగర్ గ్రామంలోని హన్మాన్ ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన గ్రామంలోని హన్మాన్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో పురాతనమైన ఈ ఆలయం ప్రాముఖ్యతను కలి గిఉందన్నారు. ఆయన వెంట హన్మాన్ స్వాములు, బీజేపీ నేతలు ఉన్నారు.

కమణీయంగా విఠల- రుక్మిణీ కల్యాణం



నిజాంసాగర్(జుక్కల్): గోర్గల్ గ్రామంలో పాండురంగ విఠల, రుక్మిణీ దేవి కల్యాణం కమణీయంగా జరిగింది. వేద పండితుడు సంజీవ్ రావ్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు కల్యాణం నిర్వహించారు. ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి దుర్గారెడ్డి దంపతులు తలంబ్రాలు ఊరేగింపుగా తీసుకెళ్లి అందించారు.

బోర్లంలో ఇఫ్తార్ విందు

బాన్సువాడ రూరల్: బోర్లంలో బుధవారం గ్రామానికి చెందిన గొబ్బూరు జనార్దన్‌రెడ్డి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. విందు భోజనం అనంతరం ముస్లిం జనార్దన్‌రెడ్డి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కుల, మత భావం లేకుండా గ్రామంలో సోదరభావంతో కొనసాగాలని కోరుకున్నారు. గ్రామస్తులు గౌస్, షబ్బీర్, దావూద్, మహిబూబ్ పాల్గొన్నారు.

'బండి' అరెస్ట్ అక్రమం



బాన్సువాడలో రాస్తారోకో చేస్తున్న బీజేపీ శ్రేణులు



లింగంపేట అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



ఎల్లారెడ్డిలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ బుధవారం జిల్లా వ్యాప్తంగా బీజేపీ నాయకులు ఆందోళనలు నిర్వహించారు. కేసీఆర్, ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసనలు తెలిపారు. పలుచోట్ల రాస్తారోకోలు చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలిచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. అర్ధరాత్రి ఒక పార్లమెంట్ సభ్యుడిని ఎలాంటి వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రశ్నాపత్రాల లీకేజీలు, ప్యాకేజీల విషయంలో బండి సంజయ్ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుండటంతో భయంతో అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. కొన్ని రోజులుగా ప్రశ్నించే వారిని అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని, సరైన పాలన చేతకాక టీఎస్‌పీఎస్సీ, పదో తరగతి పేపర్ల లీకేజీలకు కారణమవుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమడుతున్నారని అన్నారు. బట్ట కాల్చి ఇతరుల మీద నింద వేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పాలన నిజాం పాలనను గుర్తు చేస్తుందని గుర్తు చేశారు.



మాచారెడ్డిలో..



దోమకొండలో..



బీబీపేట మండల కేంద్రంలో



తాడ్వాయిలో..

బెజవాడ దుర్గమ్మ బాన్సువాడకు వచ్చినట్లుంది

స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి



ఆలయంలో స్పీకర్‌కు తులాభారం వేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

బాన్సువాడ: పట్టణంలోని కోటదుర్గాదేవి ఆలయంలో బుధవారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి తులాభారం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్పీకర్‌కు 130 కిలోల బెల్లంను ఒక్క వైపు ఉంచి మరో వైపు స్పీకర్‌ను కుర్చోబెట్టి తులాభారం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ భక్తులనుద్దేశించి మాట్లాడారు. కోటగల్లీలో నిర్మించిన కోట దుర్గమ్మ ఆలయం చూస్తే బెజవాడ దుర్గమ్మ బాన్సువాడకు వచ్చినట్లు అనిపిస్తోందని, ఆలయ కమిటీ సంకల్పంతో అతి తక్కువ సమయం కోట దుర్గాదేవి ఆలయాన్ని చూడముచ్చటగా నిర్మాణం చేపట్టారని అన్నారు. కల్కి చెరువులో బతుకమ్మలను వదిలి పెట్టేందుకు మహిళలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి కల్కి చెరువులో ఘాట్ నిర్మాణం చేపట్టేందుకు రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఆయన వివరించారు. బతుకమ్మ ఘాట్‌కు భూమి పూజ చేశారు. అనంతరం కొయ్యగుట్ట పంచముఖ హన్మాన్ ఆలయాన్ని సందర్శించారు. రూ.10 లక్షలతో నిర్మించే సన్నిదానంకు భూమిపూజ చేశారు.

జీపీ కార్మికుల బకాయిలు చెల్లించండి



మాట్లాడుతున్న సీఐటీయూ నేత చంద్రశేఖర్

మాచారెడ్డి: గ్రామ పంచాయతీ కార్మికుల బకాయిలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని జీపీలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో మాట్లాడారు. కార్మికులకు నాలుగు నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. మల్టీపర్పస్ పని విధానం రద్దు చేయాలని పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనాల జీవో అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేతలు కర్రోళ్ల సత్యం, కూచని పురుషోత్తం పాల్గొన్నారు.

పల్లె పల్లెకు కాంగ్రెస్ పార్టీ



ప్రజలకు నమస్కరిస్తున్న మదన్‌మోహన్‌రావు

లింగంపేట(ఎల్లారెడ్డి): శెట్పల్లిసంగారెడ్డిలో బుధవారం టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్‌రావు పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామన్నారు. అలాగే అయ్యపల్లి, శెట్పల్లి గ్రామాల్లో గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. బాయంపల్లిలోని హనుమాన్ మందిరంకు రూ.10 వేలు విరాళంగా అందజేశారు.

సైబర్ నేరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం సైబర్ నేరాలు, షీ టీమ్ విధులపై విద్యార్థులకు ఎస్సై శంకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాలికలను చీటింగ్ చేసినా, మహిళలను అవమానపరిచే విధంగా ప్రవర్తించినా వెంటనే 100 నంబరుకు డయల్ చేయాలని సూచించారు. మహిళలు మూఢ నమ్మకాలను వీడాలన్నారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. శాంతి భద్రతలకు ఎవరు విఘాతం కల్గించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. యువకులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెంట్ తప్పనిసరి ధరించాలన్నారు. సైబర్ నేరాలను నియంత్రించడానికి అందరూ సహకరించాలన్నారు. ఫోన్ ద్వారా వచ్చే మెసేజ్‌లు, రుణాలు ఇస్తామని చెప్పిన వారి మాటలు నమ్మవద్దన్నారు. తమ అకౌంట్ నంబరు, ఓటీపీ నంబర్లు అపరిచితులకు ఇవ్వవద్దన్నారు.

శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి



పెద్దకొడప్‌గల్‌లో మాట్లాడుతున్న ఎస్సై కోనారెడ్డి



నాగిరెడ్డిపేటలో.. ఎల్లారెడ్డి సీఐ శ్రీనివాస్



మాచారెడ్డిలో మాట్లాడుతున్న ఎస్సై సంతోష్

సాక్షి నెట్‌వర్క్: హిందూ, ముస్లింలు పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని బుధవారం పోలీసులు సూచించారు. జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో హిందూ, ముస్లిం పెద్దలతో శాంతి కమిటీలు సమావేశాలు నిర్వహించారు. మత ఘర్షణలకు పాల్పడకుండా హనుమాన్ జయంతి, రంజాన్ పండుగలను జరుపుకోవాలని, అందరూ సోదరభావంతో మెలగాలని పోలీసులు సూచించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎల్లారెడ్డిలో ఎస్సై గణేశ్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.

ఇళ్లస్థలాలు ఇప్పించాలని వినతి



వినతిపత్రాన్ని అందజేస్తున్న బీడీ కార్మికులు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గోపాల్‌పేటకు చెందిన పలువురు బీడీ కార్మికులు తమకు ఇళ్ల స్థలాలను ఇప్పించాలని కోరుతూ బుధవారం స్థానిక సర్పంచ్ వంజరి సునీతకు వినతిపత్రాన్ని సమర్పించారు. చాలా ఏళ్లుగా తాము బీదరికంలో మగ్గుతూ అద్దె ఇళ్లల్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. తమకు ఇళ్ల స్థలాలను ఇప్పించాలని వారు కోరారు. బీడీ కార్మికులకు ఇళ్లస్థలాలు ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్



లింగారెడ్డిపేటలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న కాంగ్రెస్ నేతలు



సదాశివనగర్‌లో..



గోపాల్‌పేటలో ..



సోమర్యాగడి తండాలో ఉపాధిహామీ పనుల వద్ద ..



కామారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..



భిక్కనూరులో ..

భారత తొలి దళిత ఉప ప్రధాని, స్వాతంత్య్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని జిల్లా వ్యాప్తంగా వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..బడుగు వర్గాల కోసం, సమసమాజ స్థాపన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన చరిత్రలో స్థానం సంపాదించుకున్నారని గుర్తు చేశారు. *–సాక్షి నెట్‌వర్క్*



బీర్కూర్ మండల కేంద్రంలో..



నస్రుల్లాబాద్‌లో..



జయంతి నిర్వహిస్తున్న ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



బాన్సువాడలో..



మహమ్మద్‌నగర్‌లో.. ఎమ్మెల్యే హన్మంత్ సింధే



మద్నూర్‌లో.. సర్పంచ్ దరాశ్ సురేశ్



కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ..



బోర్లంలో.. గ్రామస్తులు



బిచ్కుందలో.. ఏఎంసీ చైర్మన్ నాగ్‌నాథ్ పటేల్

సంక్షిప్తం

కొనసాగుతున్న కంటివెలుగు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): లింగంపల్లిలో కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతుంది. ఉచితంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సాయిలు సూచించారు. ఉప సర్పంచ్ దామోదర్ రావు, సీహెచ్‌వో నాగరాజు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

శోభాయాత్రను విజయవంతం చేయాలి

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో గురువారం హన్మాన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే శోభాయాత్రను విజయవంతం చేయాలని హిందూ ఐక్యవేదిక పిలుపునిచ్చింది. స్థానిక రామాలయం నుంచి 3 గంటలకు శోభాయాత్ర ప్రారంభమవుతుందన్నారు.

సిద్ధరామేశ్వరాలయ అభివృద్ధికి విరాళం

భిక్కనూరు: సిద్ధరామేశ్వరాలయం అభివృద్ధికి కామారెడ్డికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సబ్బని రాజేందర్–మమత దంపతులు రూ.5,116లు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారీ రాజేశ్వరశర్మ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు

ఎల్లారెడ్డి: పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకుని స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకాలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పద్మ శ్రీకాంత్, కార్యదర్శి రాజేందర్‌నాథ్ ఉన్నారు.

బోరు మోటారు బిగింపు

బీబీపేట: యాడారంలోని పెద్దమ్మ దేవాలయం వద్ద జిల్లా పరిషత్ నిధులతో బోరు బావి తవ్వకం చేసి, బోరు మోటారును బుధవారం గ్రామ ప్రజాప్రతినిధులు బిగించారు. దేవాలయం వద్ద తాగునీటి సౌకర్యం నిమిత్తం బోరు మంజూరు చేశారని ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు. సర్పంచ్ వెంకట్‌రావు, ఎంపీటీసీ రవి, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద..

దోమకొండ: దోమకొండ ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ వద్ద జెడ్పీ నిధులతో ఏర్పాటు చేసిన బోరు మోటర్ బుధవారం జెడ్పీటీసీ తిరుమల్ గౌడ్ ప్రారంభించారు. గతంలో నీటి సమస్య గురించి కాలనీ పెద్దలు తెలుపగా, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆదేశాల మేరకు జెడ్పీ నిధులతో బోరు వేసినట్లు తెలిపారు. మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, నాయకులు కానుగంటి నాగరాజు పాల్గొన్నారు.

టీడీపీ కార్యవర్గం ఏర్పాటు

తాడ్వాయి(ఎల్లారెడ్డి): టీడీపీ తాడ్వాయి గ్రామ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గం కో–కన్వీనర్ మహేష్ తెలిపారు. అధ్యక్షుడిగా తానయ్యోల గంగాసాగర్, ఉపాధ్యక్షుడిగా బీర్లదత్తయ్యలను ఎన్నుకున్నారు.

నేడు బైక్ ర్యాలీ

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంతో పాటు అడ్లూర్‌ఎల్లారెడ్డిలో గురువారం హనుమజ్జయంతిని పురస్కరించుకొని బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పాతూరి హనుమాన్ మందిరం నుంచి ఈ ర్యాలీ కొనసాగుతుందని చెప్పారు.

సర్దార్ పాపన్న గౌడ్‌కు ఘన నివాళి



మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని గౌడ కులస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..సర్దార్ పాపన్న ఎంతో ధైర్యశాలి అని ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌడ కులస్తులు గోవింద్ గౌడ్, తుకారం గౌడ్, విట్టాగౌడ్, తదితరులున్నారు.

బీజేపీ శ్రేణులను అడ్డుకునేందుకు చెక్‌పోస్టు ఏర్పాటు

బీబీపేట: కామారెడ్డి జిల్లాకు కూడలి అయిన బీబీపేట వద్ద కామారెడ్డి–సిద్దిపేటకు వెళ్లే రహదారిపై బుధవారం స్థానిక పోలీసులు చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. చెక్‌పోస్టు వద్ద ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో వరంగల్‌కు వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా బీజేపీ నాయకులు వరంగల్‌కు ఈ మార్గంలోనే వెళ్లే అవకాశం ఉండటంతో ముందస్తుగా చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు.

సమాచారం..

ఎడ్లబండ్లు, రథోత్సవం

లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపల్లి(ఖుర్దు) గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద గురువారం ఎడ్ల బండ్ల ప్రదర్శన, శుక్రవారం తెల్లవారు జామున రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

8న ఉచిత వైద్య శిబిరం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి సిరిసిల్ల రోడ్డులోని ఆదిత్య ఆస్పత్రిలో ఈనెల 8న ఉదయం 9.30 గంటలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి వైద్యుడు పి.అజయ్ తెలిపారు.